విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

సోమవారం 29, జనవరి 2024 4పేజీలు

చంద్రబాబుకు ఘన స్వాగతం

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: నెల్లూరులో నారాచంద్రబాబు తలపెట్టిన రాకదలిరా బహిరంగసభ విజయవంతమైంది. సభకు విచ్చేసిన చంద్రబాబుకు. టీడీపీ, జనసేన నేతలు ఘన స్వాగతం పలికారు. భారీ బహిరంగ సభకు.టీడీపీ, జనసేన శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో సభాప్రాంగణం జనసంద్రమైంది. సభ సక్సెస్ చేసేందుకు నిరంతరం శ్రమించిన జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులను కార్యకర్తలను నారాచంద్ర బాబునాయుడు అభినందించారు. జిల్లాకు విచ్చేసిన చంద్రబాబు నాయుడుకి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఒంగోలు నారాయణ రామాయణ రెడ్డి అబ్దుల్ అజీజ్ కాటన్ శ్రీధర్ రెడ్డి కోటంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కావలికి చెందిన కావ్య కృష్ణారెడ్డి ఉదయగిరి కి చెందిన బొల్లినేని రామారావు కాకర్ల సురేష్, కోవూరుకు చెందిన పోలం రెడ్డి దినేష్ రెడ్డి, కావాలి చెందిన సుబ్బ నాయుడు, కావ్య కృష్ణారెడ్డి, మాజీ శాసనసభ్యులు మాజీ పార్లమెంట్ సభ్యులు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు తొలుత ఆయనకు కసుపర్తిపాడులో ఏర్పాటు చేయబడ్డ ఎలిప్యాడ్ వద్ద ఘనంగా స్వాగతం పలికారు అనంతరం చంద్రబాబు నాయుడు రోడ్డుమార్గంగుండాసభ వేదికవద్దకు చేరుకున్నారు.

ఐఎంఏ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు

విశాలాంధ్ర - కావలి : ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కావలి శాఖ తమ ప్రతిష్ఠాత్మక సైన్స్ క్విజ్ పోటీలను 18వ సారి కావలి పట్టణం పాత ఊరిలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ప్రాంగణంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ క్విజ్ లో 26 పాఠశాలలకు చెందిన 8, 9, 10 తరగతులలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. క్విజ్ కార్యక్రమానికి ముందుగా జరిగిన సభా కార్యక్రమంలో ఐ.ఎం.ఏ. గౌరవ సలహాదారుడు, సైన్స్ క్విజ్ జీవ ప్రదాత డాక్టర్ బెజవాడ. రవికుమార్ క్విజ్ యొక్క పూర్వాపరాలను తీరు తెన్నులను వివరించారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎం.ఏ. కావలి శాఖ అధ్యక్షులు డాక్టర్ కే.సుబ్బారావు, సెక్రటరి డాక్టర్ వి. గోపికృష్ణ, ట్రెజరర్ డాక్టర్ పి శివప్రసాద్ సైన్స్ క్విజ్ ఆర్గనైజర్స్ డాక్టర్ కే.గంగాధర్ రెడ్డి, డాక్టర్ శ్రీరామ్ మనోహర్ బాబులతో బాటు పలువురు వైద్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన బి. శ్రీదేవిని ఘనంగా సత్కరించారు. మ్యాథ్స్ టీచర్ మహేష్ తన ప్రాస కవితలతో విద్యార్థులను, సభికులను అలరించి ఉత్సాహపరిచారు. శ్రీచైతన్య కళాశాల ప్రిన్సిపాల్ టివి లుకోధర్, డైరెక్టర్స్ శ్రీకర్ల, వెంకయ్య, ఎన్. మధుసూదనరావు, జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, సెక్రటరి గాదిరెడ్డి హరినాథ్, జె.వి.వి జిల్లా నాయకులు పాపిశెట్టి జానకిరామ్ లు తమ అమూల్యమైన సహాయ సహకారాలను అందించారు.

22 కోట్ల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులు:కాకాణి

విశాలాంధ్ర -ముత్తుకూరు: అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకుంటూ పరిపాలన సాగించిన ప్రభుత్వం తమదని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామాత్యులు కాకాణి గోవర్ధన రెడ్డి తెలిపారు. ఆదివారం ముత్తుకూరు మండలం ముత్తుకూరు, కృష్ణపట్నం గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల్లో మంత్రి కాకాణి పాల్గొన్నారు.తొలుత ముత్తుకూరు గ్రామానికి చెందిన ఏడుగురు విద్యార్థులు మార్షల్ ఆర్ట్సో జాతీయస్థాయి కాంపిటీషన్ కు ఎన్నికైనందుకు వారిని అభినందించారు. షాదీ మందిర్ లో సెల్ఫ్ డిఫెన్స్ ట్రెనింగ్ క్యాంప్ ను మంత్రి కాకాణి ప్రారంభించారు. అనంతరం కృష్ణపట్నం గ్రామంలో సిమెంటు రోడ్లు, డ్రైన్లు వంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ కేవలం కృష్ణపట్నం గ్రామంలోనే 22 కోట్ల రూపాయల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులు, 31 కోట్ల రూపాయలను నేరుగా వివిధ సంక్షేమ పథకాల కింద లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. ఈ విధంగా 53 కోట్ల రూపాయలను కృష్ణపట్నం గ్రామ అభివృద్ధి, సంక్షేమానికి వినియోగించామన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకుంటూ పరిపాలన సాగించిన ప్రభుత్వం తమదన్నారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చెప్పే వాటిల్లో ఒక్కటి కూడా నిజం ఉండదని ప్రతీదీ అబద్ధమే చెప్పడం ఆనవాయితీగా ఆయన పెట్టుకున్నాడు అన్నారు. సైదాపురం లో అక్రమ మైనింగ్ జరుగుతుందంటూ ఆందోళన చేసి వారు ముడుపులు ఇవ్వడంతో తెలుగుదేశం పార్టీకి చెందిన 14 మంది నాయకులు పంచుకోవడం జరిగిందన్నారు. కృష్ణపట్నం పోర్టు యాజమాన్యం పై అసత్య ఆరోపణలు చేయడంలో ఆ కంపెనీ యాజమాన్యం సోమిరెడ్డికి ముడుపులు ఇవ్వనందనే అసత్య ప్రచారం నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. కృష్ణపట్నం తిరునల్ కోర్టు తరలిపోతోందంటూ ఆ కంపెనీపై దుష్ప్రచారం చేస్తున్నాడు అన్న రు. నియోజకవర్గంలో ఆయన పర్యటించిన చోటల్లా తాను చేసిన అభివృద్ధి గురించి చెప్పుకునే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. అలాగే దళితవాడ వద్ద డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలవేసి ఘనంగా నివాలులర్పించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీపీ గండవరపు సుగుణ, జడ్పిటిసి సభ్యులు బండెల వెంకటసుబ్బయ్య, మండల పరిషత్ ఉపాధ్యక్షులు పోలిరెడ్డి చిన్నపరెడ్డి, జయలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు వెంకటేశ్వర్లు, నవీద్ భాష, సర్పంచులు మోచర్ల వజ్రమ్మ, అన్నా బత్తిన కృష్ణవేణి, ఆలపాక సీనయ్య, ఉపసర్పంచ్ రాగాల వెంకటేశ్వర్లు,నాయకులు నెల్లూరు శివప్రసాద్, దువ్వూరు చంద్రశేఖర్ రెడ్డి, రాగాల కోదండయ్య, కట్ట సుబ్బయ్య, ప్రసాద్ శర్మ, ముత్యం గౌడ్, చింతాల రమణయ్య పలువురు అధికారులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అట్టర్ ఫ్లాప్ అయిన చంద్రబాబు బహిరంగ సభ: మంత్రి కాకాణి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: ఆదివారం నెల్లూరులో జరిగిన చంద్రబాబు నాయుడు సభ పూర్తిగా విఫలమైందనిరాష్ట్ర మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు నెల్లూరులోని ఆయన నివాసంలో ఆదివారం సాయంత్రం జరిగిన విలేకరుల సమావేశంలో కాకాని మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభను చూస్తే చంద్రబాబు గ్రాఫ్ ఎంత పడిపోయిందో అర్థం అవుతుందిప్రజల్లో బలం పెరిగిందని చెబుతున్నారుకానీ సభ చూస్తే బలం ఎంతో తెలిసింది.చంద్రబాబు వల్లే టిడిపి బలహీన పడింది. రెడ్ బుక్ లో చంద్రబాబు పేరే మొదటగా లోకేష్ రాసుకోవాలన్నారు. సమావేశానికి 5 వేల కుర్చీలు వేశారు అవికూడా నిండలేదు. ముందున్న వారినే టిడిపి ఆముకూల మీడియా చూపించింది. చంద్రబాబు ప్రసంగానికి ప్రజల్లో స్పందన లేదు. సభ అట్టర్ ఫ్లాప్ అయింది. ఖాళీ కుర్చీలకే ప్రసంగాన్ని వినిపించారు. చంద్రబాబుకు దమ్ముంటే వ్యవసాయ రంగంపై చర్చకు సిద్ధమా అని ఎన్నిసార్లు సవాల్ విసిరినా చంద్రబాబు స్పందించడం లేదు. 2019 ఎన్నికల ఫలితాలే మరోసారి నెల్లూరు జిల్లాలో రిపీట్ అవుతుంది అని కాకాని గోవర్ధన్ రెడ్డి అన్నారు. విత్తనాల కోసం రైతులు గంటల మేర నిలబడితే వారిపై లాఠీ చార్జీ చేయించారు. ఇప్పుడు రైతు భరోసాకేంద్రాల్లో అన్నీ దొరుకుతున్నాయి. రైతులు ఆర్డర్చేసిన ఐదురోజుల్లోనే అందిస్తున్నాం. తుపాన్ వల్ల నష్టం జరిగిన వెంటనే రైతులకు విత్తనాలను అందుబాటులోఉంచాం. రైతులకు ఉచిత పంటల బీమాను ఇస్తున్నామన్నారు. చంద్రబాబు హయాంలో ధాన్యం కొనుగోలు చేయలేదు. అప్పుడు కోటా విధించారు. దాంతో రైతులు ఇబ్బంది పడ్డారు. ప్రస్తుతం రైతులకు గిట్టుబాటు ధరలు ఇస్తున్నాం. దీంతో గిట్టుబాటు ధరకంటే 20శాతం అదనంగా అమ్ముకున్నారు. తడిచిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తున్నామన్నారు. ప్రకృతి వైపరీత్యాలతో పంట దెబ్బతింటే అదే సీజన్‌లో పరిహారం ఇస్తున్నామన్నారు. చంద్రబాబు హయాంలో రైతుల కు విడుదలైన బీమాను పక్కదారి మళ్లించారన్నారు. రైతు రథం పేరుతో పెండింగ్ బకాయిలను జగన్ ప్రభుత్వం చెల్లించిందన్నారు. డ్రిప్ ఇరిగేషన్ కు రూ. 1000 కోట్లు చెల్లించామన్నారు. విద్యుత్ రంగంలో డిస్కం లను ఆర్థికంగా నిర్వీర్యం చేస్తే...జగన్ దానిని బలోపేతం చేశారు. ఆక్వా రైతుల గురించి చంద్రబాబు మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ఇప్పుడు యూనిట్ విద్యుత్ ఒక రూపాయి 50 పైసల కు ఇస్తానని చెబుతున్నారు. అధికారంలో ఉన్నపుడు ఆక్వా రైతులను పట్టించుకోలేదన్నారు. చంద్రబాబు కొత్త పథకాలను తీసుకు రాలేదన్నారు. రుణ మాఫీ పేరుతో రైతులను మోసం చేశారు. వ్యవసాయ రంగం పై చంద్రబాబు మాట్లాడే అర్హత లేదు2014లో చంద్రబాబు సి.ఎం.అయిన తర్వాత నెల్లూరు జిల్లాలో వరదలు వచ్చాయి. జాతీయా రహదారి కి గండి పడితే ఐదేళ్లు పట్టించుకోలేదుకేవలం తాత్కాలిక మరమ్మతులు చేశారు. వై.సి.పి.అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్రం తో మాట్లాడి పనులు పూర్తి చేయించాంసర్వేపల్లి రిజర్వాయిర్ పనులకు శంకుస్థాపన చేసి వదిలేశారు.సంగం..నెల్లూరు బ్యారేజ్ ల పనులు ఎందుకు పూర్తి చేయలేదుజగన్ నిధులు ఇచ్చి పూర్తి చేయించారురైతులనుఅడ్డు పెట్టుకుని దోచుకున్నారు. కంటైనర్ టెర్మినల్ ను తరలించడం లేదని కృష్ణ పట్నం పోర్ట్ సి.ఈ.ఓ.స్పష్టం చేశారులేని దాన్ని ఉన్నట్టుగా ప్రచారం చేస్తున్నారు. సోమిరెడ్డిని నాలుగు సార్లు సర్వేపల్లి ప్రజలు తిరస్కరించారు. చంద్రబాబు సభకు ప్రజలను తరలించేందుకు కోటి రూపాయలు తీసుకున్నాడని ఆరోపించారు. కానీ అందుకు ఖర్చు పెట్టలేదు. ఇది తెలుగుదేశంలో చంద్రబాబు నాయుడు సోమిరెడ్డి పని విధానం కనుక ప్రజలు ఎవ్వరు చంద్రబాబునాయుడు నమ్మే పరిస్థితిలో లేరు అనేది దానికి ఈ సభ ఫ్లాప్ కావడమే తార్కాణం అని మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అన్నారు

ఉద్యానవనం అధ్వానం - ప్రజలకు ఆహ్లాదం కరువు

విశాలాంధ్ర - కందుకూరు రూరల్: కందుకూరు నగరంలో కాసేపు సేద తీరేందుకు ఆహ్లాదకర ఉద్యానాలు కరువయ్యాయి కొన్ని చిన్న చిన్న ఉద్యానాలు ఉన్నప్పటికీ ప్రజలకు ఉపయోగపడేది అందుబాటులో ఉండేది దీవి లింగయ్య నాయుడు ఉద్యానము మాత్రమే అయితే ఇప్పుడు ఈ ఉద్యానము నిర్మాణ దశలో ఉండటంతో ఎంతో ఆశతో పిల్లలను తీసుకుని ఉద్యానాలకు వస్తున్న సగటు జీవికి నిరాశ ఎదురవుతుంది కందుకూరులోని దీవి లింగయ్య నాయుడు ఉద్యానము అభివృద్ధి పనులు చాలా కాలంగా సాగుతూనే ఉన్నాయి. గుత్తేదారుడు ఇష్టారాజ్యంగా పనులు కొనసాగించడంతో అధికారుల పర్యవేక్షణ లోపంతో ఉద్యానము పనులు నత్తనడకన సాగుతున్నాయి అని గుస గుస లు వినిపిస్తున్నాయి. కావున పై అధికారులు దృష్టి సారించి దీవి లింగయ్య నాయుడు ఉద్యానాన్ని త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

జగనన్న సురక్ష ఫేస్-2 కార్యక్రమాన్ని విజయవంతం చేయండి: ఎంపీడీవో

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలం ఈనెల30న పోలినేనిచెరువు గ్రామం లోని మండల పరిషత్ ప్రాదమికోన్నత పాటశాల లో యందు జగనన్న ఆరోగ్య సురక్ష ఫేస్ .2 శిబిరమును నిర్వహించంబడును. కనుక పోలినేనిచెరువు సచివాలయ పరిధిలోని ప్రజలందరూ హాజరై ఆరోగ్య సేవలను సద్వినియోగించు కోవలసినదిగా కోరుచున్నాము. శిబిరము ఉ 09.30 గం ప్రారంభమగును కనుక యం.పి.పి., జడ్.పి.టి.సి., యం.పి.టి.సి., కో అప్షన్ మెంబర్ లు సర్పంచులు, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటరీలందరు తప్పక హజరుకావలసినదిగా ఎంపీడీవో రఫీ అహ్మద్. తెలియజేశారు

నేడు 4వవిడత అసరాను పంపిణీ చేయనున్న మానుగుంట

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: మంగళవారం వలేటివారిపాలెం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఆసరా 4 వ విడత"పంపిణీ కార్యక్రమం కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి వారి ద్వారా పంపిణీ చేయడం జరగు తుంది. మండలంలోని సర్పంచ్‌లు,వార్డ్ మెంబెర్‌లు, అందరు మండలస్థాయి అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు మరియు మండలం లోని స్వయం సహాయక సంఘ సభ్యులు అందరు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

వెంకయ్యకు నివాళులు అర్పించిన కావ్య క్రిష్ణారెడ్డి



విశాలాంధ్ర - కావలి : పసుపులేటి వెంకయ్య ప్రధమ వర్ధంతి కార్యక్రమంలో కావలి తెలుగుదేశం పార్టీ నాయకులు కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు.. కావలి పట్టణం 23వ వార్డులోని వెంకయ్య నివాసానికి ఆదివారం చేరుకొని ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులతో కాసేపు చర్చించారు.

పీలేరులో టీడీపీ జెండా ఎగరాలి : నల్లారి కిషోర్

విశాలాంధ్ర-పీలేరు:- పీలేరులోజరిగిన రా.. కదలిరా.... కార్యక్రమంలో భాగంగా టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు బహిరంగ సభకు పీలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండే కాకుండా రాజంపేట, తంబళ్లపల్లి, మదనపల్లి, పుంగనూరు, రాయచోటి నియోజకవర్గలనుండి వందలాది వాహనాల్లో వేలాదిమంది తరలివచ్చి, ముఖ్యంగా కనివిని ఎరుగని రితిలో పీలేరు ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి బహిరంగ సభను విజయవంతం చేసిన తెలుగుదేశం పార్టీ, మరియు జనసేన పార్టీ కుటుంబ సభ్యులకు ప్రతీ ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.ఇదే జోష్ తో జరగనున్న ఎన్నికలలో పీలేరు నియోజకవర్గంలో టీడీపీ జెండా ఎగురావేయాలని పీలేరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ప్రజలను కోరారు.

బీజేపీ రాజంపేట పార్లమెంట్ కన్వీనర్ గా రఘురామిరెడ్డి

విశాలాంధ్ర-పీలేరు:-:రాజంపేట పార్లమెంట్ కన్వీనర్ గా బిజెపి సీనియర్ నాయకులు పాపిరెడ్డి గారి రఘు రామిరెడ్డి,అలియాస్ తిమ్మాపురం రఘున్న నియమితులయ్యారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ ఆదేశాలమేరకు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి పిలుపు మేరకు రాఘురామిరెడ్డికి అదేశాలిచ్చారు.ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీకు నేను అందించిన సేవలకు గుర్తింపుగా నామీద నమ్మకం,భారోసా, బాధ్యతతో పదవి ఇవ్వడంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు.

కోర్టు నిర్ణయన్ని అతిక్రమించిన వారిపై

చర్యలు తీసుకోవాలి:సిపిఐ

విశాలాంధ్ర-పీలేరు:- కోర్టు పరిధిలో ఉన్నటువంటి భూమి లో ప్రభుత్వం నుండి ఎటువంటి ఉత్తర్వులు లేకున్నా అతిక్రమించి జెసిబి లతో చదును చేస్తున్న పట్టించుకోని రెవెన్యూ అధికారుల తీరుపై బాధితులు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టీఎల్ వెంకటేష్ ని సంప్రదించగా ఆయన స్థలం పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ ఈ మఠంపల్లి గ్రామపంచాయతీ సర్వే నెంబర్లలో 87/1,87/2 ,84 మొదటి రెండు నెంబర్లకు పీలేరు సివిల్ కోర్టులో కేసు నడుస్తూన్న రెండవ నెంబర్ 84 సంబంధించి రాయచోటి ఆర్డీవో కోర్టులో కేసు నడుస్తున్న కూడా ఏమాత్రం లెక్కచేయకుండా జుబేర్ అహ్మద్ కు కోర్టు ఏ టువంటి అనుమతులు ఇవ్వనప్పటికీ దౌర్జన్యంగా కె.వి పల్లి మండలం, మఠంపల్లి గ్రామపంచాయతీ, కలికిరి వాండ్లపల్లి సంబంధించినటువంటి చిరంజేవిఅమ్మ, హరి, భూమిలో జెసిబి లతో చదును చేయడాని వారు ఆక్షేపించారు ఆ క్రమంలో మీకు గౌరవ కోర్టు గాని ప్రభుత్వం నుండి ఉత్తరాలు వచ్చింటే చూపించి చదును చేసుకో అని జుబేర్ అహ్మద్ అనుచరులకు చెప్పగా అతని వద్ద ఎటువంటి సమాధానం లేనప్పటికీ వీళ్ళ పైనే దౌర్జన్యం చేసే పరిస్థితి వచ్చింది అయినప్పటికీ రెవెన్యూ అధికారుల తీరులో ఎలాంటి చలనం లేకపోవడం శోచనీయమన్నారు గతంలో కూడా కోర్టు పరిధిలో ఉన్నటువంటి విషయాల్లో తాహసిల్దారు జోక్యం చేసుకుని ఆయనకు నచ్చిన వారికి అనుకూలంగా చేసినటువంటి పరిస్థితి మీద సిపిఐ గా మేము గతంలో స్పందించినటువంటి పరిస్థితి ఉందన్నారు. ఇక్కడ వైసిపి వార్డు నెంబర్ అయినా చిరంజేవి అమ్మకు కూడా న్యాయం జరగకపోవడం చూస్తుంటే డబ్బిస్తే ఏమైనా జరిగిపోతుందని ఇదొక ఉదాహరణ అన్నారు ఇకనైనా ప్రభుత్వ ఉన్నత అధికారులు స్పందించి ఆ సర్వే నంబర్లు సంబంధించిన భూమి కోర్టు పరిధిలో ఉన్నందున గౌరవ కోర్టు నుండి నుండి ఉత్తర్వులు వచ్చినంత వరకు పొలంలో ఎటువంటి చదును కార్యక్రమాలు జరగకుండా చూడాలని వారి డిమాండ్ చేశారు.

జాతీయ సేవా రత్న

పురస్కారాలు అందుకున్న చిత్తూరు జిల్లా వాసులు

విశాలాంధ్ర-పీలేరు: ఉమ్మడి చిత్తూరు జిల్లా వాసులు తొమ్మిదిమంది జాతీయ స్థాయి నంది, సేవా రత్న పురస్కారాలు అందుకున్నారు. శనివారం హైదరాబాదు రవీంద్ర భారతిలో అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ 4వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ పురస్కార ప్రధానోత్సవంలో రేణిగుంటకు చెందిన ఎంఏ జబ్బార్ ట్రస్ట్ నిర్వాహకులు, సామాజిక, ధార్మిక, కళారంగ సేవకులు, ప్రోత్సాహకులు డాక్టర్ షేక్ ఫరీద్ బాబా, హసీనాబాను జాతీయ సేవా రత్న పురస్కారం, పీలేరుకు చెందిన అంతర్జాతీయ బహుభాషా నాటక రంగ కళాకారుడు ఖాదర్ బాష షేక్, జర్నలిజం, మాస్ కమ్యూనికేటర్, ఫైన్ ఆర్ట్స్ కమ్యూనికేటర్ డాక్టర్ తుంగ యోగేష్ బాబు, లైట్ మ్యూజిక్, జానపద గాయని, మోటివేటర్ గండికోట ప్రమీల, శ్రీ నటరాజ కూచిపూడి కళామందిరం నిర్వాహకురాలు, ప్రముఖ నృత్య కళాకారిణి హరితా నగేష్, పుంగనూరుకు చెందిన ప్రముఖ గాయని, రచయిత్రి, యాంకర్ ఎస్. స్రవంతి, ఉపాధ్యాయుని, రచయిత్రి కె. గాయత్రి దేవి, గాయకులు ఎం. నారాయణస్వామి నంది పురస్కారాలను అందుకున్నారు. కార్యక్రమానికి ప్రముఖ సీనియర్ సినీ నటి పూర్ణిమ రత్నం, సినిమా నిర్మాతలు రామ సత్యనారాయణ, టీవీ షో ప్రొడ్యూసర్ కపిల్ దేవ్, ప్రముఖ జ్యోతిష్య పండితులు దైవజ్ఞ శర్మ, రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ వ్యవస్థాపకురాలు లక్ష్మీ సామ్రాజ్యం, అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ ఎస్. సరోజనమ్మ, నిర్మాత గుర్రపు విజయ్ కుమార్ చేతుల మీదుగా ఈ పురస్కారాలు ప్రధానోత్సవం జరిగింది. ఈ సందర్భంగా నాటక, సంగీత, నృత్య, పలు సేవా రంగాలకు చెందిన 60 మందికి నంది, జాతీయ సేవా రత్న పురస్కారాలను నిర్వాహకులు ప్రధానం చేశారు.

ఉపాధ్యాయులకు వయోపరిమితి పెంచండి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : 1998 మినిమం టైమ్ స్కేల్ ప్రాతిపదికన పనిచేస్తున్నఉపాధ్యాయులవయోపరిమితి 62 సంవత్సరాలకు పెంచాలని పలువురు ఉపాధ్యాయులు ఆదివారం రాత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ,ఫుడ్ ప్రాంససింగ్ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి నీ కలిసి విజ్ఞప్తి చేశారు.అలాగే తమ వేతనాలను కూడా పెంచి పెన్షన్ వసతి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు తమకు పాతికేళ్ల అనంతరం పెద్ద మనసుతో మానవతా దృక్పథంతో తమ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన మేలు ఎప్పటికీ తమ జీవితాల్లో మరవరానిదని మంత్రి కాకానికి వివరించారు. గత ఏడాది ఏప్రిల్ నెల 14వ తేదీన తాము ఉద్యోగాల్లో నియామకం అయ్యామని అయితే నియామక ఉత్తర్వులు ఉద్యోగ విరమణ వయస్సు 60 ఏళ్లుగా ప్రభుత్వం నిర్ధారించి ఉందని వారు వివరించారు. ప్రభుత్వ ఉద్యోగుల సాధారణ ఉద్యోగ విరమణ వయస్సు 62 ఏళ్లుగా ఉన్నందున తమకు కూడా ఆ వెసులుబాటు కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు.60 ఏళ్ళు విరమణ వయస్సు ఉన్నందున ఇప్పటికే చాలామంది ఉద్యోగ విరమణ స్వల్ప కాలంలోనే పొందాలని త్వరలోనే మరి కొంత మంది విరమణ వయసుకు దగ్గరలోఉన్నారనిఈదృష్ట్యా తమకు రిటైర్మెంట్ వయసు 62సంవత్సరాలకు పెంచాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి కాకానిగోవర్ధన్రెడ్డిమాట్లాడుతూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో 1998 డీఎస్సీ ఎంటిఎస్ ఉపాధ్యాయుల సంఘం ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర, కార్యదర్శి రిజ్వి, సలహాదారులు ఎస్.కె.ఎం.గౌస్ మొహిద్దిన్, జిల్లా కోఆర్డినేటర్ రాయసం రాంబాబు, సిహెచ్ కృష్ణారెడ్డి, సయ్యద్ నయీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

పొంగళ్ళ కార్యక్రమంలో కావ్య క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర - కావలి : రజకుల కుల దైవం మడియాల స్వామి పొంగళ్ళు కార్యక్రమంలో కావలి తెలుగుదేశం పార్టీ నాయకులు కావ్య క్రిష్ణారెడ్డి ఆదివారం పాల్గొన్నారు. కావలి పట్టణంలోని 16వ వార్డు బాలకృష్ణారెడ్డి నగర్ లోని మడియాల స్వామిని కావ్య క్రిష్ణారెడ్డి దర్శించుకున్నారు. కార్యక్రమానికి విచ్చేసిన క్రిష్ణారెడ్డి కి రజక సోదరీమణులు హారతులు పట్టి స్వాగతం పలికారు. రజక సోదరులు బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ప్రతి ఇంటికి క్రిష్ణారెడ్డి ని ఆహ్వానించి రజక సోదరులు సత్కరించారు. రజక సోదరుల ఆప్యాయతకు క్రిష్ణారెడ్డి ధన్యవాదములు తెలిపారు.

నేటితో ముగియనున్న ఇంటర్ తత్కాల్ స్కీమ్

విశాలాంధ్ర-పీలేరు :-ఇంటర్మీడియేట్ బోర్డు కార్యదర్శి సౌరభ్ గౌర్ ఆదేశాల మేరకు ఇంటర్మీడియేట్ పబ్లిక్ ఎగ్జామ్ 2024 పరీక్ష ఫీజ్ తత్కాల్ స్కీమ్ నేటితో ముగియనున్నదని అన్నమయ్య జిల్లా ఇంటర్మీడియేట్ డిఐఈఓ కృష్ణయ్య తెలిపారని పీలేరుకు చెందిన అన్నమయ్య జిల్లా ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘ అధ్యక్షులు నాగసురేష్ తెలిపారు. అపరాధ రుసుం 3000 తో పరీక్ష ఫీజు కట్టవచ్చునని ఆయా కళాశాలలో సాయంత్రం 5గంటలకు వరకు కట్టవచ్చునని తెలిపారు. ప్రిన్సిపాళ్లు తమ,తమ కళాశాలల్లో ఉండి విద్యార్థుల ఫీజులు కట్టించుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని పరీక్ష రుసుం కట్టని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఫిబ్రవరి 5 చలో విజయవాడను విజయవంతం చేయండి: బిటిపి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : ఉపాధ్యాయులు, ఉద్యోగులు దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని బిటిపిచేపట్టిన మూడు దశల ఉద్యమం లో భాగంగా ఆదివారం నెల్లూరు నగరం దర్గామిట్ట మున్సిపల్ ప్రాథమికోన్నత పాఠశాల నందు "చలో విజయవాడ" కార్యక్రమం కరపత్రం ఆవిష్కర కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిటిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టేటి. రమేష్ కరపత్రం ఆవిష్కరించి,మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను గాలికి వదిలేసిందని, ఉపాధ్యా యులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని వాపోయారు. ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించినా సమస్యలను పరిష్కరించ కుండా కాలయాపన చేస్తుందనీ,బిటిపి మూడు దశల ఉద్యమాన్ని చేపట్టిందని ,మూడో దశలో భాగంగా ఫిబ్రవరి 5వ తేదీన విజయవాడలో ధర్నా చౌక వద్ద మహా ధర్నా నిర్వహిస్తామని ,ఈ ధర్నా కార్యక్రమాన్ని రాష్ట్ర నలుమూలల నుండి బిటిపి శ్రేణులువేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపకులు నూకలపాటి రమణయ్య, రాష్ట్ర నాయకులు వేణుగోపాల్ ఆదినారాయణ, స్టెల్లా,రఘు,మనోజ్ ,తిరుపతయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మాస ప్రసాద్, భాగ్యమ్మ, రాజశేఖర్, చిన్నయ్య, చెంచయ్య, మల్లిఖార్జున, రవి తదితరులు పాల్గొన్నారు.

నేడు సయ్యద్ నూర్‌షావలి గంధ మహోత్సవం



విశాలాంధ్ర -రాపూరు : రాపూరులో వెలసియున్న హజరత్ ఖాజా ఏ ఖాజా సయ్యద్ నూర్ షావలి మహమ్మద్ మహమ్మదుల్ హాసేని చిష్టి వుల్ ఖాదరి రహమత్తుల్లాహి మరి యు హజరత్ సయ్యద్ జలాల్ మౌ లుద్దీన్ షాఖాదరి రహమత్తుల్లాహి వార్ల 45 వ గ్రంధ మహోత్సవం సోమవారం రాత్రి శ్రీ వార్ల గ్రంధం ముత్తవల్లి ఇంటి దగ్గర నుండి ఫకీర్ జరబులు,నౌరంగి మే ళాలతో హజరత్ ఖ్వాజ్ సయ్యద్ షా అరిఫుల్లా మొహమ్మద్, మహ మ్మదుల్ హుసేన్ చిష్టివుల్ ఖాదరి సజ్జాద్ నషీన అస్తానయె మగ్ దూ ముల్లాహి కడప గురువుల గంధము ఫాతేహ చదివించి అందరికి పంచ దం జరుగుతుందని.31 వ తేది బు ధవారం ఉదయం 7 గం:తహలీల్ ఫాతెహ జరిగి గంధం అందరికి పం పిణీ చెయడం జరుగుతుందని జనాబ్ షేక్ ఖాజా హుస్సేన్ సయ్యద్ నూర్ షావలి దర్గా ముతవలి మరియు కమిటీ సభ్యులు తెలియజెసారు.

ఈవీఎంలకు వ్యతిరేకంగా ఈ నెల 31న ధర్నా

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: నెల్లూరు జిల్లా వల్లేటివారిపాలెం నందు, BAMCEF అనుబంధ సంస్థ అయిన (భారత్ ముక్తి మోర్చ) ఆధ్వర్యంలో లో ఈ నెల అనగా జనవరి 31 తారీఖు నాడు దేశ రాజధాని ఢిల్లీ లో, ఈవిఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్) ల ద్వారా ఎన్నికలు నిర్వహిస్తూ తద్వారా ఎన్నికల లో జరుగుతున్న మోసాలకు కారణం అవుతున్న భారత ఎన్నికల సంఘం (ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా) యొక్క రాజ్యాంగ విరుద్ధ చర్యలను ఖండిస్తూ భారత్ ముక్తి మోర్చ జాతీయ అధ్యక్షులు వామన్ మేశ్రాం పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా 32 రాష్ట్రాల నుంచి భారత్ ముక్తి మోర్చ రాష్ట్ర కమిటీల నుంచి 3 లక్షల మంది పాల్గొనున్నారు. అందులో భాగంగానే వాలేటి వారి పాలెం మండలంలో ఈవిఎంలకు వ్యిరేకంగా మహాధర్నా పోస్టర్‌ను, కరపత్రాలను భారత్ ముక్తి మోర్చ అధ్యక్షులు గద్దం వెంకట్రావు, నెల్లూరు జిల్లా అధ్యక్షులు పురుషోత్తం, వలేటి వారి పాలెం మండల అధయక్షుడు అనిల్ కుమార్‌లు పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రావు మాట్లాడుతూ, ప్రపంచంలో సాంకేతికంగా అభివృద్ధి చెందిన దేశాలలో అమెరికా,ఇంగ్లాండ్, ఫ్రాన్స్, జెర్మనీ, ఇటలీ మొదలగు దేశాలలో ఈవిఎంల ద్వారా ఎన్నికలు జరపడం నిషేధించబడింది. కానీ భారత దేశంలో ఎన్నికలు ఈవిఎంల ఎందుకు జరుపుతున్నారు అని సూటిగా ప్రశ్నించారు .మండల అధయక్షుడు అనిల్ కుమార్ మాట్లాడుతూ ఇంత పెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికలు నిర్వహించడం కాంగ్రెస్, జాతీయ పార్టీలుగా చలామణి అవుతూ ప్రజాస్వామ్యాన్ని హత్య చేస్తున్నారని మండిపడ్డారు.ఈ కార్యక్రమం లో కూడల భాస్కర్, సాదు చెన్నకేశవలు , మాధవరావు,కనకాద్రి,చైతన్య,కిరణ్,ప్రసాద్,మోహన్,పురుషోత్తం,సన్ని తదితరులు పాల్గొని కొ హటావో - దేశ్ బచావో, ఇవి వద్దు బ్యాలెట్ పేపర్ ముద్దు అంటూ నినదించారు.

విద్యార్థులకు టి-షర్టులు పంపిణి

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు మండలంలోని గోనుపల్లి లోని ఉన్నత పాఠశాల ప్రాథమిక తరగతుల విద్యా ర్థులకు పాఠశాల లోగోతో కూడిన టీ షర్టులు, రాపూరు మండల రైతు భరోసా కేంద్రం వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు మరియు పెంచలకోన దేవస్థాన మాజీ ట్రస్టు బోర్డ్ చైర్మన్ నెల్లూరు రవీంద్ర రెడ్డి ద్వారా పంపిణీ చేయడం జరిగింది. షర్టులు రవీంద్ర రెడ్డి మిత్రులు ఆంగ్లో ఫిల్ సంస్థ అధినేత మల్లికార్జున రెడ్డి మరియు ప్రధానోపాధ్యాయులు ఆచార్య నాగేంద్ర కుమార్ సౌజన్యంతో ఏర్పాటు చేశారు. మంచి మనసు న్న వారి ధాతృత్వానికి మరియు మూర్తీభవించిన వారి సామాజిక చైతన్యానికి కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ లక్ష్మి, పరంధామయ్య, దేవి, శేషగిరిరావు, రాము మరియు లక్ష్మి విజయమ్మ లకు పాఠశాల తల్లిదండ్రుల కమిటీ మరియు ప్రధానోపాధ్యాయులు ఆచార్య నాగేంద్ర కుమార్ ధన్యవాదాలు తెలియజెసారు.

క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు లోని తిక్కన్న పార్క్ సమీపంలో స్వర్గీయ బండారు పెంచలయ్య, అన్వేష్ వారి జ్ఞాపకార్థంగా ఫ్రెండ్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మెగా టీ 10 క్రికెట్ టోర్నమెంట్ని విజేతలకు రాపూరు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఖాజావుద్దీన్ బహుమతులు అందజేశారు. రాపూరు లోని తిక్కన్న పార్క్ సమీపంలో స్వర్గీయ బండా రు పెంచలయ్య, అన్వేష్ వారి జ్ఞాప కార్థంగా ఫ్రెండ్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మెగా టీ 10 క్రికెట్ టోర్నమెంట్ని మొదటి బహుమతి విజేతలకు రూ 21116 రాపూరు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయ కులు ఖాజావుద్దీన్,జనార్ధన్ రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఖాజాముద్దీన్ మాట్లా డుతూ ఫ్రెండ్స్ అసోసియేషన్స్ సభ్యులు ఇలాంటి కార్యక్రమాలు మరె న్నో జరపాలని విజేతలకు బహుమ తులు అందజేయడం ఆనందంగా ఉందని అన్నారు,ఈ కార్యక్రమం లో పోసిన రాము, కూరాకు సాయి, ఆర్ పి, తదితరులు పాల్గొన్నారు,

రాజీనామాకి సిద్దమైన ఎంపీటీసీ

భూ పంపిణీకి మూడు లక్షల డిమాండ్ చేసిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర- వరికుంట పాడు: మండలంలోని విరువూరు ఎంపీటీసీ సభ్యురాలు కాలే లక్ష్మీదేవి, ఆమె భర్త కాలే రమేష్ వైసీపీ పార్టీకి రాజీనామా చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు ఆదివారం వారు తమకు జరిగిన అన్యాయం, అవమా నంపై ఆమె గళమెత్తారు. నార్త్ కొండాయ పాలెం పంచాయతీలో తమకు తెలియకుండా తాము రూపొందించుకున్న భూ పంపిణీకి అవసరమైన వివరాలను మరి కొంతమంది వారికి అనుకూలం గా మార్చుకున్నారని, మేము ఎంపీటీసీగా గెలిచేందుకు కృషి చేసిన దళితులకు భూ పంపిణీ చేయాలని అడగగా మమ్మల్ని మూడు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేసినట్టు వారు పేర్కొన్నారు. నిబంధనలకు తూట్లు పొడుస్తూ తమను రాజకీయంగా అణగతొక్కే ప్రయత్నంలో బాగంగా పాల్పడుతు న్నారని వారు ఆవేదన వ్యక్తంచేశారు. ఎంపీటీసీ గా గెలుపొందే దుకు ఎన్నో కష్ట నష్టాలు భరించామని, అయితే తాము అర్హుల జాబితాను రూపొందించుకోగా, అదే పేర్లను వారి వివరాలను మరో వ్యక్తులు రూపొందించుకుంటుండటంతో మానసిక వ్యధకు గురై ఈ నిర్ణయం తీసుకున్నామని ఎంపీటీసీ దంపతులు పేర్కొన్నారు. వైసీపీ ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డితో ఈ విషయంపై చర్చించి రాజీనామా పత్రాలను అందిస్తామని తెలిపారు.

వి ఆర్ కు కందుకూరు పట్టణ ఎస్ఐ హనీఫ్

కందుకూరు పట్టణ ఎస్సైగా ఆనంద్ భాస్కర్

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: బాధ్యతలు చేపట్టిన నుండి పేదలు చిరు వ్యాపారులు మహిళలు తదితరులపై మరో గజినీల విజృంభించే నిరంతరం మానసిక వేదనకు గురిచేసిన కందుకూరు పట్టణ ఎస్సై హనీఫ్ అకస్మాత్తుగా వి ఆర్ కు వెళ్లారు కందుకూరు పట్టణ ఎస్ఐగా నెల్లూరు దిశా పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్న ఆనంద భాస్కర్ రానున్నారు ఎస్సై పై పలు ఆరోపణలు రావటంతో పాటు పత్రికలు కథనాలు ప్రచురించాయి ఈ నేపథ్యంలో పోలీసు ఉన్నతాధికారులు ఎస్ఐ ను వి ఆర్ కు పిలిపించి బదిలీ చేసినట్లు తెలుస్తుంది ఈ సందర్భంగా ఎస్సై బదిలీలతో బాధిత ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు

జలదంకి జెడ్పి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర-జలదంకి: జలదంకి జిల్లా పరిషత్ పాఠశాల లో 1992-93 సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం జలదంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగింది. తాము చదువు కున్న పాఠశాలలో బాల్య స్నేహితులతో కలిసి సంతోషాన్ని పంచుకున్నారు. చిన్ననాటి తీపి గుర్తులు జ్ఞాపకానికి తెచ్చుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హెచ్ఎం కొండారెడ్డి పాల్గొనగా, ఆ విద్యార్థులకు విద్యను అందించిన హిందీ టీచర్ విజయలక్ష్మి, వెంకటేశ్వర్లు హాజరయ్యారు. బుజ్జి ,వాసు, హజరత్ తదితరుల ఆధ్వర్యంలో కార్యక్రమం జరుగగా పూర్వ విద్యార్థులు రాము,మల్లికార్జున రెడ్డి,బాదుల్లా, రమేష్ హరిబాబు, మనోహర్ పాల్గొన్నారు.

వైసిపి నాయకులు రామచంద్రారెడ్డికి మంత్రి పరామర్శ

విశాలాంధ్ర- మనుబోలు: మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి మండలంలోని మడమనూరు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు కొండూరు రామచంద్రా రెడ్డిని ఆదివారం పరామర్శించారు. కొండూరు రామచంద్రారెడ్డి తల్లి సరోజినమ్మ(94) అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న మంత్రి సరోజనమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రామచంద్రారెడ్డిని ఓదార్చి పరామర్శించారు. తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన వెంట ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ మారం రెడ్డి ప్రదీప్ రెడ్డి, మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి హరి గోపాల్ రెడ్డి, ఆయన వెంట ఉన్నారు.

ఇంజనీరింగ్ సహాయకురాలకి ఉత్తమ సేవ పురస్కారం

విశాలాంధ్ర-బిట్రగుంట : బోగోలు మేజర్ పంచాయితీలో ఇంజనీరింగ్ సహాయకురాలుగా పనిచేస్తున్న సి శ్వేత కు 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ విజయవాడ మేనేజింగ్ డైరెక్టర్ జి లక్ష్మయ్య ఉత్తమ సేవ పురస్కారాన్ని అందజేశాడు బోగోలు మండల గృహనిర్మాణ సంస్థ ఇంచార్జ్ ఏ ఈగా ఆమె అందించిన సేవలకు గాను ఈ పురస్కారం అందించినట్లు వారు తెలిపారు ఈ సందర్భంగా శ్వేత మాట్లాడుతూ ప్రభుత్వం తమకు ఇచ్చిన ఈ అవార్డు వృత్తి పట్ల అంకిత భావాన్ని బాధ్యతలను మరింత పెంచిందన్నారు రాష్ట్రస్థాయిలో ఆమెకు అవార్డు రావడం పట్ల పలువురు అధికారులు ప్రజా ప్రతినిధులు ఆమెను అభినందించారు.

ఎంపీ విజయసాయి రెడ్డిని కలిసిన మేయర్ దంపతులు

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న ప్రజా సాధికార బస్సు యాత్ర ఆదివారం గూడూరుకు చేరుకుంది. ఈ సందర్భంగా వైసీపీ రీజినల్ కోఆర్డినేటర్ ఎంపీ విజయ సాయిరెడ్డి గూడూరుకు వచ్చారు. ఆయనను నెల్లూరు కార్పొరేషన్ మేయర్ స్రవంతి, ఆమె భర్త జయవర్ధన్ గూడూరులో మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనకు శాలువా కప్పి సాదర స్వాగతం పలికారు.

అంతర్జాతీయ విలువిద్య పోటీలకు ఎంపికైన మణిదీప్ రెడ్డి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: అంతర్జాతీయ విలు విద్యా పోటీలకు అమెరికా లోని లాస్ వెగాస్ నందు ఫిబ్రవరి 1 నుండి 4 వ తేదీ వరకు జరిగే మెగా షూట్ లో పాల్గొనేందుకు ఆంధ్ర నుండి వెళ్తున్న జట్టులో గొర్రెపాటి మణిదీప్ రెడ్డి పాల్గొంటున్నాడు. మణిదీప్ రెడ్డి స్వగ్రామం నెల్లూరు జిల్లా వాకమళ్ళ వారి పాలెం. మణి దీప్ గత డిసెబరులో నెలలో పంజాబ్ లో జరిగిన అల్ ఇండియా యూనివర్సిటీ ఛాంపియన్షిప్ పోటీల్లో కృష్ణా యూనివర్సిటీ నుంచి పాల్గొన్నారు.... ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో రాయపూర్ లో జనవరి 4నుంచి 6 వ తేదీ వరకు జరిగిన జాతీయ స్థాయి సబ్ జూనియర్ పోటీలలో పాల్గొని %చీ=ు% కి క్వాలిఫై అయినాడు. ఈ సందర్భంగా విలువిద్య సామాగ్రి బహూకరించి మణిదీప్ రెడ్డి ని ప్రోతహిస్తున్న రామయ్య ఫౌండేషన్ ట్రస్ట్ కందుకూరు చైర్మన్ ఉన్నం నళిని దేవి , హరిబాబు దంపతులకు మణిదీప్ తల్లిదండ్రులు విజయభాస్కర్ రెడ్డి ,పార్వతి గార్లు కృతజ్ఞతలు తెలియజేశారు.

రైతుల కోసం రాజగోపాల్ రెడ్డి

విశాలాంధ్ర-జలదంకి: ఉదయగిరి నియోజకవర్గ పరిధిలో సోమశిల జలాల తో పంటలు పండే మండలం ఒక్క జలదంకి మండలం. కావాలి పరిధిలో ఉన్న జలదంకి మండల పొలాలు వరి పంటను రైతన్నలు సాగు చేస్తారు. ఈ సంవత్సరం తీవ్ర వర్షాభావంతో సోమశిల జలాశయంలోకి పూర్తిస్థాయిలో నీళ్లు చెరకపోవటంతో, జిల్లా సాగునీటి మండలి సమావేశంలో కావలి కాల్వకు ఎస్వీ పాలెం మేజర్ వరకు సాగునీరు అందించేందుకు తీర్మానం చేశారు. అయితే జలదంకి మండలంలో ఆ తరువాత కురిసిన వర్షానికి చెరువులలో నీళ్లు చేరడంతో, ఆ కొద్దిపాటి నీటితోనే రైతన్నలు చెరువుల కింద కొంతమేర వరి పంటను సాగు చేశారు. ఈ క్రమంలో సోమశిల జలాశయంలోకి కూడా కొన్ని టీఎంసీల నీరు చేరింది. తమ నియోజకవర్గంలో ఉన్న చిన్నక్రాక రిజర్వాయర్ క్రింది భాగంలో ఉన్న చెరువులకు సోమశిల నీటిని కేటాయించాలని జిల్లా కలెక్టర్ మంత్రి ఇరిగేషన్ అధికారులకు ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి విజ్ఞప్తి ఎలాంటి సమాధానం లేకపోవడంతో రాజగోపాల్ రెడ్డి ఈ విషయాన్ని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ముఖ్యమంత్రి ఆదేశాలతో చెరువులకు నీళ్లు ఇచ్చేందుకు అధికారులు పాలకులు సుముఖత వ్యక్తం సంగం బ్యారేజీ నుంచి కొద్ది క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తుండడంతో , ఆ వచ్చే నీళ్లు ఎస్వీ పాలెం మేజర్ ఎస్కేప్ ఛానల్ వరకే సరిపోతున్నాయి. అక్కడి నుంచి వచ్చే కొద్ది మోతాదు నీరు కాలువపై ఉన్న మోటార్లకే సరిపోతున్నాయి. చిన్న క్రాక బేలన్సింగ్ రిజర్వాయర్లో నీటి నిల్వలు అడుగంటుతున్నాయి. ఈ క్రమంలో రైతన్నలు పడుతున్న ఇబ్బందులను చూడలేక, రైతన్నలకు ఎట్టి పరిస్థితుల్లో నీళ్లు ఇవ్వాలనే ఉద్దేశంతో మేకపాటి రాజగోపాల్ రెడ్డి జలదంకి మండల కన్వీనర్ పాలవల్లి ఉన్నారు.

సెల్ఫ్ డిఫెన్స్ అవసరం: మంత్రి కాకాణి

విశాలాంధ-ముత్తుకూరు: ఆత్మరక్షణ ప్రతి ఒక్కరికి అవసర మని ఇలాంటి శిక్షణను ఏర్పాటు చేసిన నిర్వచనం రాష్ట్ర వ్యవసాయ, సహకారం, మార్కెటింగ్ , ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి అభినందనలు ఆదివారంమండల కేంద్రంలో సింహపురి కరాటి అకాడమీ మాస్టర్ ధనుష్ ఆధ్వర్యంలో ఏషియన్ గేమ్స్ కి ఏడు మంది విద్యార్థులు ఎంపికైన సందర్భంగా సన్మాన సభ నిర్వహించారు. ఈ సన్మాన సభలో ముఖ్యఅతిథిగా వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పాల్గొని విద్యార్థులను ఘనంగా సన్మానించి, వారికి మెడల్ బహుకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఆత్మ రక్షణకు ఒక విద్య అనేది నేర్చుకొని ఉండటం మంచిది అన్నారు . ఇలాంటి విద్యలో విద్యార్థులను ప్రోత్సహించడం వల్ల వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని ఆయన తెలిపారు.అనంతరం విద్యార్థులు చేసిన కరాటి విన్యాసాలను తిలకరించారు. ఏషియన్ గేమ్స్ ఎంపికైన విద్యార్థులకు మంత్రి కాకాణి శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కి కరాటే విద్యార్థిని, విద్యార్థులు, నిర్వాహకులు,మాస్టర్లు, స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీపీ గడవరం సుగుణ, ఎంపీటీసీలు యల్లంగారి వెంకటేశ్వర్లు, షేక్ నవీద్ భాష, మాస్టర్ ధనుష్, మత్స్యకార నాయకులు, వైయస్సార్సీపి నాయకులు పాల్గొన్నారు.

కంటైనర్ టెర్మినల్ తరలించేది లేదు

విశాలాంధ్ర-ముత్తుకూరు: అదాని కృష్ణపట్నం పోర్టు కంటైనర్ టెర్మినల్ ను తరలిస్తుందని, మూసేస్తుందని కొందరు చేస్తున్న ఆరోపణలలో వాస్తవం లేదని కంటైనర్ టెర్మినల్ యధావిధిగా కొనసాగుతుందని అదాని కృష్ణపట్నం పోర్టు సీఈవో జి జే రావు తెలిపారు. ఆదివారం కృష్ణపట్నం పోర్ట్ లోని హెూటల్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అదా నీ కృష్ణపట్నం పోర్టు లిమిటెడ్ కంటైనర్ కార్యకలాపాలను మూసివేస్తోందని, కాటుపల్లి పోర్టుకు మారుస్తున్నట్టు ఇటీవల రాజకీయ పార్టీలు మీడియాలో ప్రస్తావించడం జరిగిందన్నారు. ఆదోనిఓడరేవులు ప్రత్యేక ఆర్థిక మండలి గత కొన్ని సంవత్సరాలుగా అద్భుతమైన అభివృద్ధిని సాధిస్తూ ఉన్నాయన్నారు. తాము ఈ ఓడరేవు తీసుకున్నప్పటి నుంచి నేటి వరకు కరోనా సమయంలో తప్ప మిగిలిన రోజుల్లో కంటైనర్ కార్యకలాపాలు సాగించడం జరిగిందన్నారు. కృష్ణపట్నం పోర్టును తాము అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతోనే తీసుకోవడం జరిగిందన్నారు. కోర్టులో ఇప్పటివరకు 14 బెర్తులు ఉన్నాయని, ఇంకా బెర్తులు నిర్మించేందుకు అనుమతులు కూడా ఉన్నాయన్నారు. కంటైనర్ టెర్మినల్, బెర్తు, యార్డు ఇతర పరికరాల మౌలిక సదుపాయాలు యధాతధంగా ఉన్నాయన్నారు. భవిష్యత్తులో కూడా ఎలాంటి కంటైనర్ తిరునల్ నైనా నిర్వహించగల సత్తా కృష్ణపట్నం పోర్టుకు ఉందన్నారు. ఈ పోర్టు అత్యంత లోతైన పౌర్ణమి ఎలాంటి పెద్ద నౌకలు వచ్చినా సరే ఇబ్బందులు లేకుండా బర్త్ రాగలరని ఆయన తెలిపారు. వ్యాపార కార్యకలాపాలు చేయడం వల్లనే ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులు కూడా సకాలంలో చెల్లిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగపడుతూనే సి ఎస్ ఆర్ నిధులతో నేలటూరు వద్ద ఫిషింగ్ జెట్టిని నిర్మిస్తున్నామన్నారు. ఇది ఈ ప్రాంత మత్స్యకారులకు తమ జీవనోపాధిని పెంచుకునేందుకు ఉపయోగపడుతుంది అన్నారు భారతదేశ తూర్పు తీరంలో ఉన్న కృష్ణపట్నం పోర్టు అంతర్జాతీయ ప్రమాణాలతో అన్ని వాతావరణ పరిస్థితులలో కోర్టు తమ సేవలను అందిస్తుంది అన్నారు. మల్టీ మోడల్ కనెక్టివిటీ తో దక్షిణ భారతదేశంలోని ల్యాండ్ లాక్డ్ లోతట్టు ప్రాంతాలకు కూడా పోర్టు తన సేవలను అందిస్తుందన్నారు నేషనల్ హైవే 16, నేషనల్ రైలు నెట్వర్క్ చెన్నై, కోల్కతా వంటి మెయిన్ లైన్లకు ఈ పోర్టు దగ్గరగా ఉందన్నారు. కృష్ణపట్నం ఓడరేవులో అత్యాధునిక మౌలిక సదుపాయాలు, మేకనైజ్డ్ హ్యాండ్లింగ్ సిస్టమ్స్, డెడికేటెడ్ స్టోరేజ్ యార్డులు ఉన్నాయన్నారు. ఇవి బల్క్, బ్రేక్ బల్బ్ కార్గో కోసం కాలుష్యం లేని నిర్వహణ సేవలను అందిస్తోంది అన్నారు. అలాగే కృష్ణపట్నం పోర్టులో తాము తీసుకున్న సమయంలో ఎంతమంది ఉద్యోగులు ఉన్నారో ఏ ఒక్కరిని కూడా తీసివేయలేదు అన్నారు. ఉద్యోగుల భద్రతకు ఎలాంటి ముప్పు లేదని ఆయన తెలిపారు. అలాగే వ్యాపారస్తులు ఆందోళన చెందాల్సిన పనిలేదని కంటైనర్ తెరినల్ యధావిధిగా కొనసాగుతుందని ఆయన తేల్చి చెప్పారు.

రా.. కదలిరా కార్యక్రమంలో కావ్య క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర - కావలి : నెల్లూరులోని ఎస్ విజిఎస్ కాలేజీ గ్రౌండ్స్ లో జరిగిన రా.. కదలిరా బహిరంగ సభలో కావలి తెలుగుదేశం పార్టీ నాయకులు కావ్య క్రిష్ణారెడ్డి ఆదివారం పాల్గొన్నారు. పలువురు జిల్లా, నియోజకవర్గ నేతలతో కలసి ఆయన స్టేజి పై ఆశీనులైనారు. బహిరంగ సభకు విచ్చేసిన చంద్రబాబు నాయుడు కి శాలువ కప్పి, బొకే అందజేసి సత్కరించారు. క్రిష్ణారెడ్డిని ఆప్యాయంగా పలకరించిన చంద్రబాబు నాయుడు భుజం తట్టి ప్రోత్సహించారు.

చంద్రబాబును కలిసిన ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: తెలుగుదేశం పార్టీ పిలుస్తోంది. రాకదలిరా కార్యక్రమంలో నెల్లూరులోని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు భారీ బహిరంగ సభ జరిగింది. నెల్లూరు జిల్లాలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఎమ్మెల్యేలు సహచర నియోజకవర్గ ఇన్చార్జ్ లతో కలసి కార్యక్రమంలో పాల్గొన్న కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఈ సందర్భంగా నాగేశ్వరరావు, చంద్రబాబు నాయుడు కి బొకేతో స్వాగతం పలికారు.